కెరమెరి : పల్లకీతో శివాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

సిర్పూర్(యు) : మహాదేవ్ ఆలయం లో బారులు తీరిన భక్తులు

ఆసిఫాబాద్ టౌన్ : బూరుగూడ శివాలయంలో కల్యాణానికి హాజరైన భక్తులు

చింతలమానేపల్లి కర్జెల్లి ముసలమ్మ గుట్ట శివాలయం వద్ద ..

హరోం..హర..!

- మార్మోగిన శివనామస్మరణ
- ఘనంగా మహాశివరాత్రి
- కిక్కిరిసిన ఆలయాలు
- భక్తుల ప్రత్యేక పూజలు

'హరోం..హరా..! హరహర మహాదేవ..శంభోశంకర..! ఓం నమశ్శివాయ..!' అంటూ శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. శుక్రవారం ఉదయం నుంచీ ఉపవాస దీక్షలో ఉండి, సాయంత్రం వేళ మహాదేవుడి దర్శనానికి భక్తులు బారులు తీరడంతో ఆలయాలు కిటకిటలాడాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, భజనలు చేశారు.

ఆసిఫాబాద్‌టౌన్, మార్చి 8 : మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని బూర్గుగూడ, గుండి, మోతుగూడ, గ్రామాల్లో నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ శివాలయంలో శివపార్వతుల కళ్యాణం,శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. బురుగూడ శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం అనంతరం రథోత్సవం వైభవంగా నిర్వహించారు.

కెరమెరి, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి శోభయాత్ర వైభవంగా జరుపుకున్నారు. నెహ్రూనగర్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామికి ఉదయం జలాభిషేకం నిర్వహించి అఖండ దీపారాధనతో ప్రత్యేక పూజలు చేశారు. కెరమెరి మార్కెట్ మీదుగా శివాలయం వరకు శోభ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి మంజుల లక్ష్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనంద్‌రావ్, ఆలయ కమిటీ నాయకులు ఎల్లప్ప, జగన్, మధుకర్, కోవ దేవ్‌రావ్ నాయకులు ఉన్నారు.

సిర్పూర్(టీ), మార్చి 8 : మండలంలోని వెంకట్రావ్‌పేట్, టోంకిని గ్రామ సమీపంలోని పెన్ గంగానదిలో భక్తులు పుణ్యస్నానం చేశారు. ఆనంతరం టోంకిని హనుమాన్ , పలు ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

దహెగాం, మార్చి 8 : మండలంలో దహెగాం,లగ్గాం,బీబ్రా,కొంచవెల్లి, హత్తిని, చిన్నరాస్పల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

తిర్యాణి, మార్చి 8 : మండలంలోని గుడిపేట్ పంచాయితీ పరిదిలోని రమాశంకర్, గుడిగుట్ట సంఘమేశ్వర, చింతపల్లి పంచాయితీ పరిదిలోని చెలిమెల నాగోబా శివక్షేత్రం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులతో కలసీ ఆలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేకర్, ఆత్రం సక్కు యూత్‌ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు) ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని మహదేవ్ మందిరంలో భక్తులు మహాదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లింగాపూర్,మార్చి 8 : మండలంలోని కొత్తపల్లి, లింగాపూర్, వంజారిగూడ, కింనాయక్‌తాండ, జాముల్‌ధార, కంచన్‌పల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వంజరిగూడ హనుమాన్ ఆలయంలో మహిళలు శివలీల అమృత్ గ్రంథం పారాయాణం చేశారు.

జైనూర్, మార్చి 8: మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

కౌటాల, మార్చి 8: మండలంలో శుక్రవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని సదాశివపేట శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అంబేద శంకరయ్య, సంతోష్‌లు శివునికి మహా అభిషేకం, ఆరాధన, అర్చన, హారతి, శివపార్వతుల ఉత్సవ మూర్తుల ఊరేగింపు, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కంకలమ్మ గుట్టపై ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కనకయ్య ఆధ్వర్యంలో హోమం, హారతి, కళ్యాణం, తాటిపల్లి కుర్దా వద్దగల హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్ములే దత్తు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మిహట్టి వద్ద ప్రాణహతి నది తీరాన గల శ్రీ కార్తీక్ మహారాజ్ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. విర్దండి వార్దా నది సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలను నిర్వహించారు.

బెజ్జూర్, మార్చి 8 : మండల కేంద్రంలోని ఆలయ ప్రాంగణంలో మహాశిరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు మండలంలోని ప్రాణహిత నదికి వెల్లి పుణ్య స్నానాలు ఆచరించారు. కాగజ్‌నగర్‌కు చెందిన గోవింద్ లాల్, మంగిలాల్ అసావ బ్రదర్స్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ మరియు శక్తి డైరీ డిస్ట్రిబ్యూటర్స్ సురేష్, శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. రాత్రి 8 గంటలకు శిపార్వతుల కళ్యాణను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

చింతలమానేపల్లి , మార్చి 8 మండలంలోని కర్జెల్లి, ముసలమ్మగుట్ట శివాలయం, రణవెల్లి ఆంజనేయ స్వామి ఆలయం, శివపెల్లి, బూరుక్‌గూడ, హేటిగూడ ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాణహిత నదిలో గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

రెబ్బెన, మార్చి 8 : మండలంలోని నంబాల శ్రీ ప్రసన్న పరమేశ్వరాలయం, దుగ్గపూర్ శివాలయం, గోలేటి శ్రీ కోదండ రామాలయం సముదాయంలోని శివాలయం, రెబ్బెన శివాలయం లలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పరమేశ్వరుడి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రెబ్బెన సీఐ చిట్టి బాబు, ఎస్ఐ చంద్రశేఖర్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా ఈస్‌గాం శివమల్లన్న జాతర

కాగజ్‌నగర్ టౌన్ , మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని త్రినేత్ర శివాలయం, గణేష్ మందిర్, లక్ష్మినారాయణ దేవాలయంతో పాటు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో ఉదయం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు శివాని దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి అభిషేకం చేశారు. జాతర సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటి చైర్మన్ మైలారపు మురళీధర్, ఆలయ ఈఓ గర్రెపెల్లి వేణుగోపాల్ గుప్తా ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు, జిల్లా జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ దంపతులతో పాటు పలువురు ప్రముఖులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. జాతర సందర్భంగా జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు చేశారు.

జాతరలో సేవా కార్యక్రమాలు

కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు దంపతులు

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు పండ్లు, మంచినీరు, మంచినీటి బాటిళ్లు, మజ్జిగ, పులిహోర పంపిణితో పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్ఐలు రామన్‌కుమార్, సోనియా, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

ఈస్‌గాం జాతరకు తరలి వచ్చిన భక్తులు

గుడిపేట్ రమా శంకర్ ఆలయంలో పూజలు చేస్తున్న ఆత్రం సక్కు

ఈస్‌గాం జాతరకు తరలివచ్చిన భక్తులు

సిర్పూర్(టి) మండలకేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

లగ్గాంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా 108 కలశాలతో పూజలు చేస్తున్న భక్తులు

దహెగాంలో పూజలు చేస్తున్న భక్తులు

నంబాల శ్రీ ఓం ప్రసన్న పరమేశ్వరాలయంలో కన్నుల పండువగా రథోత్సవం

రెబ్బెన శివాలయం లో పూజలు చేస్తున్న ఎంపీపీ జుమ్మిడి సౌందర్య

ఈస్‌గాం జాతరలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్

కౌటాల: సదాశివపేట శివాలయంలో హారతి ఇస్తున్న ఆలయ ప్రధాన అర్చకుడు శంకరయ్య

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గోలేటిటౌన్‌షిప్ సీఈఆర్ క్లబ్ లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

ఆసిఫాబాద్‌టౌన్, మార్చి 8 : అంతర్జాతీయ మహి ళా దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని పలు కార్యాలయాలు, గురుకులాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులను శాల్వలతో సత్కరించి సన్మాణించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి యువరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీశ్‌బాబు, న్యాయవాదులు రాజీవ్ రెడ్డి, రాపర్తీ రవి, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, మార్చి 8 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల సీఈఆర్ క్లబ్ లో శుక్రవారం సింగరేణి సేవా సమితి బెల్లంపల్లి ఏరియా ఆధ్వర్యంలో ఏరియా జీఎం రవిప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ ఏరియా అసుపత్రి ఏసీఎంవో ఉషా రాణి, బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు నళినినరేందర్, ఏరియా ఎస్వో టూజీఎం మచ్చగిరి నరేందర్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(సివిల్) సతీశ్‌బాబు, సీనీయర్ పీవో ప్రశాంత్, సీనీయర్ సేవా సమితి సభ్యులు సోల్లు లక్ష్మి తదితరులు ఉన్నారు.

తాగునీరు పంపిణీ

చింతలమానేపల్లి , మార్చి 8 : మండలంలోని కర్జెవెల్లి గ్రామంలో గల ముసలమ్మ గుట్టలో శుక్రవారం క్రీయేటింగ్ స్మైల్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యవస్థాపకుడు కోట సాయికృష్ణ ఆధ్వర్యంలో 150 క్యాన్‌లు రెండు రోజుల పాటు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంను ప్రజలు గమనించి కోటసాయికృష్ణని అభినందించారు. వీరికి సహకారం అందించిన వారు కోట శంకరయ్య, మెట్టపల్లి బ్రహ్మానందం చారి, బండార అంజన్న, నికాడి సుధాకర్ సందర్భంగా క్రీయేటింగ్ స్మైల్ వ్యవస్థాపకుడు కోట సాయికృష్ణ మాట్లాడుతూ మా ఫౌండేషన్‌కు ఎవరైన దాతలు సహకరిస్తే మరిన్ని సామాజిక సేవలు చేయడానికి ముందుంటామన్నారు.

నేడు మహాగావ్‌లో సామూహిక వివాహాలు

సిర్పూర్(యు) ఫిబ్రవరి 08 : మహా శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని మహాగావ్‌లో గల సంత్ సురోజీ బాబా ఆశ్రమం ఆధ్వర్యంలో 12 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తారు. సంత్ సురోజీ బాబా సుమారు 70 సంవత్సరాల క్రితం మహాగాంవ్ గ్రామాని ఏర్పాటు చేసి ఇక్కడ మహాదేవ్(శివుడు) మందిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎంతో మంది ప్రజలను భక్తి మార్గంలో నడిపించారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

వాంకిడి, మార్చి 8 : మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచా యతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను శుక్రవారం తుమ్మె మహా రాజ్, సంఘం ఆధ్వర్యంలో వాంకిడి శివాలయం ఆవరణలో కార్మికులను ఆ సంఘం నాయకులు పారిశుధ్య కార్మికులను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో బండే నాందే వ్,ఇటంకర్ తుకా రాం,నొగడే రమేష్,శ్రీనివాస్,ఇటన్‌కర్ సదాశివ్,ఖమాన ఎంపీటీసీ హివ్రే ప్రవీణ్‌కుమార్,రాకేష్, సుచిత్,నొగడే రమేష్ ఉన్నారు.

మన సంస్కృతి తెలియజేసేందుకే..

ఝార్ఖండ్ వాసి సైకిల్ యాత్ర

15 రాష్ట్రాల మీదుగా 2వేల కిలో మీటర్ల ప్రయాణం

సైకిల్ యాత్ర లో రాజీవ్ కుమార్ మెహతా

సిర్పూర్(టీ), మార్చి 08 : మన సంస్కృతిని తెలియజేసేందుకే సైకిల్‌తో భారతదేశ యాత్ర చేపట్టినట్లు ఝార్ఖండ్ వాసి రాజీవ్ కుమార్ మెహతా పేర్కొన్నారు. శుక్రవారం రాజీవ్ కుమార్ మెహతా భారతదేశ యాత్రలో భాగంగా సిర్పూర్(టీ) పట్టణానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరిలో మానవత్వం కనుమరుగవుతోందన్నారు. మన సంస్కృతి ఏంటో, పెద్దలకు మనం ఇవ్వాల్సిన విలువలు, గౌరవాలను ప్రతి ఒక్కరికీ తెలియజేసేందుకు తాను సైకిల్‌తో భారతదేశ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. నేను ఒక్క రుపాయి లేకుండా సైకిల్ యాత్ర చేస్తున్నట్లు ఇప్పటివరకు ప్రజలే తన అవసరాలకు సరిపడా మానవత్వంతో నడిపిస్తున్నారన్నారు. నా ప్రయాణం ఢిల్లీ నుండి ప్రారంభించానని తరువాత హర్యాన, చండీగఢ్, పంజాబ్, జమ్ము కశ్మీర్, లడఖ్, హిమచల్ ప్రదేశ్, యూపీ, ఉత్తరఖండ్, మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు. మళ్ళీ అక్కడినుండి రాజాస్థాన్, మహరాష్ట్ర, గోవా, కర్నాటక, తమిళనాడు, ఆనంతరం తెలంగాణకు చేరుకున్నట్లు తెలిపాడు. ఇకముందు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ తరువాత జార్ఖండ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 15 రాష్ట్రాల్లో ముగిసిన యాత్రలో దాదాపు 2వేల కిలో మీటర్లు సైకిల్‌తో ప్రయాణం చేసినట్లు తెలిపారు. శుక్రవారం సిర్పూర్(టీ)కి చేరుకున్న రాజీవ్ మెహతాను మండలంలోని యువకులు ఘనంగా సన్మానించారు.

శివాలయంలో ఎస్పీ పూజలు

ఎస్పీ సురేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్‌కుమార్

వాంకిడి, మార్చి 8: మండల కేంద్రంలోని శివాలయాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకొని, పత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్‌కుమార్, ఆలయ కమీటీ సభ్యులతో కలసి ఎస్పీని శాలువాతో సన్మానించారు. భక్తుల రాకతో శివ కేశవ ఆలయం కిటకిటలాడింది. ఎస్పీ వెంట ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య,వాంకిడి సీఐ బి. శ్రీనివాస్,కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు,వాంకిడి ఎస్ఐ సాగర్,శివ కేశవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రెబ్బెన, మార్చి 8: మండలంలోని నంబాల, రెబ్బెన సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు 9వ తేది శనివారం రోజున విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని రెబ్బెన విద్యుత్ ఏఈ ఇమ్రాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ నిలిపివేయటం జరుగుతుందని తెలిపారు.

క్రీడలతో స్నేహభావం

వాంకిడి, మార్చి 8 : క్రీడలు యువతలో స్నేహభావం, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో రెండో రోజు ప్రారంభమయిన కబడ్డీ పోటీల్లో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ (డీవైఎఫ్ఐ)యువతకు ఉద్యోగాలు యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెతికి తీయడం కోసం క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.